ఆలిపెంకివారు ఆత్మబంధువు లన్నారు. అందులో బావమరిది స్థానం మరింత కీలకమైంది. ఇటు ఇంట్లోనూ, అటు ఇంటినుంచి బైటికంపడంలోనూ బావమరదికి 'మర్యాద' జరిపిన బలాత్కార సత్కార ప్రహసనమ్ః

సర్కిలినస్పెక్టరు తిట్ల కొలిమిలోనుండి వచ్చినట్లు గాడ్పు సెగలు కక్కుతున్నది. నిప్పులు రాలుస్తున్న ఎండలో ఉస్సురుస్సురంటూ, కాళ్ళీడ్చుకుంటూ ఇల్లు చేరాడు కానిస్టేబులు నాంచారయ్య.

ఇంట్లోకి వస్తూనే టోపీతీసి చేతితో పట్టుకుని 'వెధవ ఇల్లు! ఇంతకంటే టేసన్లోనే హాయిగుంది' అని ఇంటిని తిట్టుకున్నాడు.

ముందు గదిలోని నులక మంచంమీద శరీరాన్ని చేరవేసి 'ఇది పూరాగా ముసలిదైపోయింది దీంట్లో పడుకొంటే టేసన్లో కేడీ యెదవలి గాల్లో యేలాడదీ సన్నట్టే వుంది' అని వాపోయాడు.

లేచి కూర్చొని చేతిలో టోపీని మంచంలో పడవేసి ఈ యెదవ ముండ ఏడ ఏడుస్తాంది?' అని పెళ్ళాని మనసారా దీవించాడు.

తలొంచుకుని బూట్లు విప్పిగీసి మంచం కిందకు తోసేసి పెళ్ళాన్ని గట్టిగా అరిచి పిలవబోయేంతలో "ఏంది బావా? ఇప్పుడే నేంరా రావడం?" అని పలకరింపు విని ఉలిక్కిపడి గాబరాగా తలెత్తాడు

ఎదురుగా ముప్ఫయి రెండు పళ్ళూ బయటపెట్టుకొని కీచు గొంతుకతో "కోరినాన్" నవ్వు వెదజల్లుతూ నిలబడ్డాడు బామ్మర్ది

నోరు తెరిచాడు నాంచారయ్య.

బయటి వడగాడ్పు ఇంట్లోకూడా వచ్చింది

# సమర్పణం

## ఆనందకుమార్




ఎప్పుడు వూళ్ళో లేనప్పుడు దొమ్మికేసు వచ్చినట్లు పూరిగా డబ్బులేని నెలాఖరో వూడిపడ్డ బామ్మర్దిని నవ్వుతూ పలకరించాలో, ఏడుస్తూ కౌగలించుకోవాలో తెలీక కాసేపు చిరాకుపడ్డాడు నాంచారయ్య.

జవానుని ముందు పంపించి వెనుక తీరుబడిగా వస్తున్న సర్కిలులాగా లోపల్నుంచి ముందుగదిలోకి వచ్చింది భార్యారత్నం.

చిరాకును ఓ గుటకతో మింగి "ఏంట్రా, ఎప్పుడొచ్చినవ్?" అని చెప్పా పెయ్యకుండా పవర్లోకి వచ్చేసిన పార్టీలాగా, చడీ చప్పుడు లేకుండా మర్డర్జేసేసిన కేటుగాడిలాగా నిలబడ్డ బామ్మర్దిని జూసి కూపీలాగాడు నాంచారయ్య.

"ఇప్పుడే బావా నేనొచ్చింది." అన్నాడువాడు. తానేదో ఘనకార్యం చేసినవాడిలాగా మొహంపెట్టి

"జేబులు కొట్టే మొహమూ, వీడూను! ఈ నా కొడుక్కి యిదే టైం దొరికినాది

పూడిపడటానికి" అని మనస్సులో తిట్టుకుంటూ పైకిమాత్రం "ఊళ్ళ అందరు బాగున్నారా?" అని పలుకరించాడు.

డబ్బాలో రాళ్ళుపోసి ఊపినట్లు గలగలా నవ్వాడు బామ్మర్ది. పైగా "బాగలేక ఏమౌతరు?" అని ఎదురు ప్రశ్నించాడు.

"ఈ ఎండల్లో మాడి చస్తున్నరు. దానికి నవ్వెందుకురా లమీకే-" అని ఈసడించుకుంది నాంచారయ్య అంతరంగం.

ఈ బామ్మర్దిగాడు అవసరంవున్నా లేకపోయినా నవ్వటంమాత్రం అలవాటు చేసుకున్నాడు. తన నవ్వు మొహం ఎన్నో సమస్యల్ని అవలీలగా పరిష్కరించి వేస్తుందని అతగాడి నమ్మకం.

"మా తమ్ముడీడ కిళ్ళీ దుకాణం పెడ్తడంట-" అన్నది నాంచారయ్య అర్ధభాగం.

నక్సలైట్లను వెదకడానికి కాంపుకి పోమ్మని ఆర్డరొచ్చినంత కంగారుపడాడు నాంచారయ్య. కాని ఆ కంగారును తన మెలిదిరిగిన మీసాల మధ్య నొక్కేసి కనుబొమలు పైకిలేపి బామ్మర్దిని చూశాడు.

బామ్మర్ది మళ్ళీ ముప్పయిరెండు పళ్ళూ బయట పెట్టాడు

"ఛ! నోర్మయ్యా లమీ..." అనబోయి "బాగుంది." అన్నాడు నాంచారయ్య.

బాగున్నది తన నవ్వో, తను కిళ్ళీ దుకాణం పెట్టడమో అర్థంకాక తన దంత ప్రదర్శనమానుకున్నాడు బామ్మర్ది. కాని, తాను కిళ్ళీదుకాణం పెట్టేయోచన మాత్రం మానుకోనట్టే కనపడ్డాడు.

"నువ్వు కొద్దిగా సాయం జెయ్యాల బావా. డబ్బులు కావనుకో. మాట సాయం చాలు" అన్నాడు అతగాడు నవ్వుతూ.

"చూద్దాం" అన్నాడు నాంచారయ్య తన మొహంలో ఏ భావం ప్రదర్శించకుండా జాగ్రత్తపడుతూ.

"బావ చెయ్యకేం చేత్తడా నన్నా! నువ్వు దిగులు మానుకొని ఈ పూటకు హాయిగా నిద్రపో" అన్నది నాంచారయ్య భార్య. మొగుడి తరపున అభయదానం చేస్తూ.

భార్యను తినేసేలా చూడబోయి తమాయించుకుని తాను తినలేదన్న విషయం గుర్తుకు రాగా "తిండి పెడ్తవా? లేదా?" అనడిగాడు నాంచారయ్య.

నాంచారయ్య భార్య మిగిలివున్న రెండో గదిలోకి నడిచింది "ఇంగ రాండి తమ్ముడూ! తిందురుగాని!" అంటూ.

భోజనాలైన తర్వాత బామ్మర్ది ముందుగదిలో మునలిమంచంమీద నిద్రపోతే తాను పెళ్ళాంతో మాట్లాడుతూ కూర్చున్నాడు నాంచారయ్య. ఎన్నడూలేంది భర్త మధ్యాహ్నంపూట ముచ్చటు వేసుకుని కూర్చొనేసరికి ముచ్చటపడిపోవటమే కాకుండా బోల్డంత ఆశ్చర్యపోయింది నాంచారయ్య భార్య.

"మా ఎప్పయి ఊళ్ళలేదుగని......." అంటూ సంజాయిషీ యిచ్చుకున్నాడు నాంచారయ్య. తర్వాత "విడువన్నటుండి కిళ్ళీదుకాణం పెడ్తనంటండు ఏంది కత?" అని ఆరా తీశాడు.

"కొలువులేకపాయె మరి. ఇయ్యాల్రేపు కొలువులు దొరకేటందుకు యెన్నితిప్పలు పడాల! ఎన్ని తిప్పలుపడ్డా చివరికి తిప్పడి తిక్కే మిగిలింనన్నటు ఎన్ని కష్టాలుపడ్డా ఆ కొలువు దొరకదుగదా. అందుకని యాపారం చేతనంటున్నడు" అంది కొద్దిసేపాగి "వ ప్రాటా లేకుంటే మంచిపిల్ల మాత్రం యాడదొరుకుది?" అని మనసులోని మాట పైకి అనేసింది.

"ఎవరా తిప్పలు? ఏందా కత?" అని మాత్రం నాంచారయ్య అడగలేదు. తీగ లాగితే డొంకంతా కదిలే ప్రమాదంవుంది. తన ఏడేళ్ళ సంసార సర్వీసులో భార్యతో ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదన్న నిర్ణయానికి వచ్చేశాడునాంచారయ్య.

పంపాటా లేకపోయినా ఈ దేశంలో ఆడపిల్లలు దొరక్కపోరు. కాని మంచి పిలంటే కట్నం తెచ్చే పిల్లని నాంచారయ్యకు అర్థమైపోయింది

తల గోక్కున్నాడు నాంచారయ్య. "పీనుకే తల మాసినోడు పిలని స్తడుగని" అని పొరపాటున తన స్వగతంలోని సందేహాన్ని బయటికే అనేశాడు.

జాతి ముప్పయి మూడు వంకరు తిప్పింది భార్యామణి. ఆఫరాల్ జవానుగాడు సర్కిలుకి ఎదురు తిరిగినంత రాద్ధాంతం చేసేసింది. "తల మాసేగా మా నాన్న నన్ను నీకిచ్చింది. ఈ యేడవ కొలువులో నువ్వు మేడలుగటి నన్ను రాణీలా కూకోబెడావని ఆశపడి మరీ యిచ్చిండు" అని సన్నసన్నగా వడ్డించింది.

నాంచారయ్య మాట్లాడకుండా అక్కడే చాప పరుచుకని పండుకున్నాడు. ఆ గదే వంట గది. అదే భోజనాల గది. కాండ్రాకచో అదియే స్నానాల గది. విశ్రాంతి గది మరియు పడక గది.

భార్య శాంతించినంక కంఠంలోనికి కాసింత ప్రేమ తెచ్చుకుని "ఒసే నాంచారి!" అని పిలిచాడు నాంచారయ్య. ఇక్కడ బామ్మర్దిగాడు కిళ్ళీ దుకాణంపెడితే తమ కెన్ని కష్టాలున్నాయో వివరించి చెప్పాలని నాంచారయ్య వుద్దేశం. అసలే యిప్పుడున్న ఎప్పయి మేక నమిలినట్టు రోజుకు ముప్పయి జర్దాకిళ్ళీలునముల్తాడు. పొగగొట్టంలా యాభై సిగరెట్లు కాలుస్తాడు.

కాని నాంచారి నాంచారయ్య మాటలు వినదల్చుకోలేదు. అతడు మరీ ఎక్కువ మాట్లాడక ముందే - "నీ సాకులన్నీ తర్వాత జెప్పుగని - రాత్రికి మాత్రం చేపలేవన్యా" అని హుకుం జారీచేసింది.

లోపల్నుండి చిరాకు తన్నుకొని


ఉచితము! ఉచితము!

## తెల్ల మచ్చలు

అన్నిరకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మార్చును. త్వరలోనే చర్మం మామూలు రంగు పొందును. ప్రచారం నిమిత్తం ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి.

Krishna Chandra Vaidaya (AJ)
P. o Katri Sarai (GAYA) INDIA

## తెల్ల వెంట్రుకలుండవు

హెయిర్ డైతోకాదు. పేటెంటు పర్చబడిన మా ఆయుర్వేద తలనూనె తెల్ల జుట్టును నిగనిగలాడే నల్ల జుట్టుగ చేస్తుంది. ఇది మెదడుకు కళ్ళకు టానిక్కు. ఒకసారి వాడి చూడండి. మీరు పూర్తిగా సంతృప్తి పొందుతారు. వెల రు. 10/-పూర్తి కోర్సు రు. 26/- పోస్టేజి అదనం. ఇంగ్లీషులో వ్రాయండి.

SANJIWANI AUSHADHALAYA
P.o. Katri Sarai (Gaya)

## దీర్ఘవ్యాధులకు ఉత్తమ వైద్యం!



దురభ్యాసములకులోనై దాంపత్యసౌఖ్యంపొందలేనివారు,హెర్నియా, చర్మవ్యాధులకు పోస్టుద్వారావరిబీజము(బుడ్డ). మూత్రవ్యాధులు, ఇస్నోఫీలియా, దమ్ము, ఉబ్బసమునకు ఆపరేషన్‌లేకుండ రండి.

డా॥ దేవర,
5/1, బ్రాడిపేట, గుంటూరు-2

బ్రాంచి: రత్నా టాకీస్‌వద్ద, తెనాలి, ఫోన్ : 551

వచ్చింది. "ఏ.... యెదవ బతుకు.' అని తనను తాను తిట్టుకొన్నాడు. ఉన్నపళాన తనను శ్రీకాకుళం అడవుల్లో వేసినా బిచ్చ రించుకొని వుండేవాడే మోగాని నెలాఖర్లో పెళ్ళాం చేసిన 'లిస్టు'ని అర్థం చేయటం మాత్రం నాంచారయ్యకసలు వచ్చలేదు.

పైగా ఈమధ్య ఒక్క కేసూ దొరికి చావటంలేదు. అంతెందుకూ - నిన్నగాక మొన్న పదోతరగతి పబ్లిక్ పరీక్షల దగ్గర డ్యూటీ పడ్డప్పుడు కూడా తనెదురుగానే వెధవ లక్ష్మీ కొడుకులంతా తమతమ బంధు మిత్ర పరివారాలంతటికీ కాపీలు అందించ డానికి ఆ సెంటరు కిటికీలూ, తలుపులూ పట్టుకొని యేలాడతావుంటే తాను మాటాడ కుండా నిమ్మకు నీరెత్తినట్టు నిలబడ్డా ఏ వెధవా యెర్రని యేగానీ కూడా రాల్చ లేదు. ఇదికాదుపని అని వాళ్ళను బెదరించ బోతే ఆ గుంపులోనుంచి రెండు రాళ్ళు విసిరారు కూడాను డ్యూటీమీద వున్నది యిద్దరు కాని సేబిళ్ళే కాబట్టి మాట్లాడకుండా వూరుకొన్నాడుగాని లేకపోతే తనకెంత ఇన్సల్టుగా అనిపించిందని! అసలు అటు వంటిచోటే డబ్బు చేసుకోవాలి. కాని ఒక్క పైసా కూడా దొరకలేదంటే చెడ్డ నామోషీగా వుంది. అప్పటికీ ఆ సెంటరు దగ్గర స్పెషల్ పోలీసోళ్ళను కూడా యేశారు. కాని ఆళ్ళేమో సివిల్ పోలీసోళ్ళే అంతా చూసుకుంటారు లెమ్మన్నట్లు హాయిగా, దర్జాగా బీడీలు తాగుతూ కూర్చుండిపోయారు.

పైసలేమీ రాలనప్పుడు ఎప్పుయి 'మా ఇంటికో కోడిపెట్ట తేరా' అని అడిగి నట్టుంది పెళ్ళాం తన నడగటం.

"చూద్దంలేవే-" అన్నాడు నాంచారయ్య చివరికి నసుగుతూ.

"చూద్దం ఏందయ్యా! బావా బామ్మర్ది లొకవె పుంటె లోకులంతా యింకోవైపు" అని సామెతే వుందిగద. నాడికి నీసు లేకుండా తిండిబెట్టమంటావా!" అని దబా యించేసింది నాంచారయ్య భార్య.

గుండెల్లో రాయి పడింది నాంచారయ్యకు.

ఎప్పుడయినా ఎప్పుయి మాటైనా తీసేసి వుండొచ్చుగాని భార్య మాట తీసెయ్య డానికి వీల్లేదుగాక వీల్లేదు.

"సర్లే-" అన్నాడుగాని నాంచారయ్య గుండెల్లో మాత్రం గుబులు మొదలైంది.

* * *

సాయంకాలం అయిదు గంటలవు తున్నది.

నీరెండ ప్రపంచ వేదికమీద చేస్తున్న




నాట్యం మృణాలినీ సారాభాయ్ నాట్యంలా ఆహ్లాదకరంగా వుంది.

ఆ సమయంలో బామ్మర్దిని వెంటేసు కుని బజార్లోకి వచ్చాడు నాంచారయ్య. ఆహ్లాదం....అందం....యివేవీ నాంచా రయ్యకి అర్థం కావు. అతడికి కావాల్సింది అర్జెంటుగా అయిదు రూపాయలు. అవెలా సంపాదించాలో కూడా అతడికింకా తోచడంలేదు.

పేకాట క్లబ్బులవాళ్ళు యివ్వాల్సిన మామూళ్ళు యిచ్చేశారు.

రోడ్డుమీద చక్రం ఆట నడిపే ఎద వలూ ఎప్పుడో ముట్టజెప్పారు.

పట్నా సెంటర్లన్నీ యిప్పుడప్పుడే సంది చ్చేట్లు లేవు.

రోడ్డుపక్కన బుట్టలు,బండ్లు పెట్టుకొని పళ్ళూ, ఫలాలూ, పకోడీలు అమ్ముకొనే నాగన్నలూ యెన్నడో తాతలనాడే డబ్బు లిచ్చేశారు.

ఇంకెవర్ని అడగాలి?

ఒక్క దొంగెదవా కనపట్టంలేదు.

పెళ్ళాం అడిగిన చేపలన్నీ నీళ్ళల్లోనే వున్నట్లనిపించింది నాంచారయ్యకు.

మూడు రోడ్లు కలిసే కూడలిలోకి వచ్చారు. అప్పుడడిగాడు బామ్మర్ది-"బావా! మాత్రం పొయ్యాలి ఎక్కడా?" అని.

చికాకుగా తన లాగుజేబీ చూపించ బోయి ఆగి తీవ్రంగా బామ్మర్ది వేపు చూశాడు నాంచారయ్య.


బామ్మర్ది యిబ్బందిగా కదిలి చిటికిన వేలు చూపించాడు.

"అదిగో! ఆ సందులో ఆ గోడ దగ్గర తగలబడు" అని కసురుకుంటూ ఓ సందు చూపించి ముందుకు నడిచాడు నాంచా రయ్య దిక్కులు చూస్తూ.

అప్పుడు కనపడ్డాడు జమేదారు జాఫరలీ. ఎండాకాలంలో మబ్బు కనపడినట్లయింది. గుండ్రంగా దొర్లుకుంటూ నడుస్తున్నాడు. ఏనుగు పాఠంచెప్పినంక పిల్లల్ని ఏనుగును చూపించడానికని పట్నంలో వున్న 'జూ'కి తీసుకెళ్ళాల్సిన అవసరం ఆ ఊళ్ళోవున్న మాస్టార్లకెప్పుడూ రాలేదు. జాఫరలీ పేరు చెప్తే చాలు పిల్లలకు 'ఏనుగు' పాఠం పూర్తిగా అర్థమైపోయేది.

లోకంమీదవున్న కసినంతా రోడ్డుమీద చూపెడుతూ, బలంగా అడుగులు వేస్తూ, గాలితో యుద్ధంచేసి దాన్ని వెనకకు నెడు తున్నవాడిలా ఆయాసంగా వస్తున్నాడు జాఫరలీ.


నాంచారయ్యను చూడగానే తన ఖాకీ




కాయాన్ని నిటారుగా నిలబెట్టడానికి వ్యర్థ ప్రయత్నం చేశాడు జాఫరలీ. "ఏంటిదిబే! ఇంటికిపోయి ఇప్పుడా రావటం!" అని తన అధికారాన్ని ప్రదర్శించాడు.

మర్డర్ కేసులో "క్లూ" దొరికినంత సంబరపడిపోయేడు నాంచారయ్య.

"గురువా! ఒక కేసు దొరికింది. నీకు సకం-నాకు సకం...." అన్నాడు ఒక్క



సంక్రాంతి పాదముద్ర

చిత్రం : డి. వెంకటలక్ష్మి

అంగలో జాఫరలీ చెవిదగ్గర చేరి.

"ఏంటిది బే-" అంటూ అనుమానంగా చూశాడు జాఫరలీ.

తర్వాత తన సర్వీసులో మొదటిసారి అడ్డుప్రశ్నలు వెయ్యకుండా నాంచారయ్య చెప్పిందంతా విన్నాడు. బంగినపల్లి మామిడిపండులాంటి తన మొహాన్ని కంద గడ్డ చేసుకొన్నాడు. అసలా మొహాన్ని తాను అద్దం చూసుకున్నాడంటే బెదిరిపోయి వారంరోజులు హాస్పిటల్లో చేరి వుండేవాడు. సదరు మొహంతో కోపంగా ఎవరో దొంగని తరుముతున్నవాడిలా పరుగులాంటి నడక నడిచాడు.

మలుపుదగ్గర సందులో గోడదగ్గర నిలబడి పాంటు గుండీలు పెట్టుకుంటున్న నాంచారయ్య బామ్మర్ది తన మెడమీద మూడుటన్నుల రాయి పడ్డట్టు అదిరిపోయాడు. తర్వాత తనమీద పడింది ఓ మనిషి చెయ్యని తెలుసుకున్నాడు. ఆ చెయ్యి ననుసరించి ఓ కందగడ్డలాంటి మొహాన్ని. ఎర్రని జీర కళ్ళనూచూసి బెదురుకుని మళ్ళీలాగు తడిపేసుకున్నాడు. కసాయివాడి చేతిలో చిక్కిన మేకపిల్లలా గిజగిజలాడుతూ. ఎండిపోయిన గొంతుకని తడిచేసుకుంటూ తన బావగారు పోలీసు జవానని గుర్తుకుతెచ్చుకొని. నిభాయించుకొని "ఏంటి?....ఏంటిది?" అని మాత్రం అడగగలిగాడు హీనస్వరంతో.

"ఏంటిదో అంతా తెలుస్తుంది బే— ముందు ఛేసన్కి నడువ్—" అన్నాడు జాఫరలీ అతడి కాలరుని గట్టిగా చేతిలో బిగించి పడుతూ.

"ఎందుకు?....ఎందుకు?!" అని గొంతు పెగుల్చుకొని అడిగాడు.

"ఎక్కడబడితే అక్కడ పిశాబ్ పొయ్యటానిక్కి యిది పందులదొడ్డి అనుకున్నవ్- లేకపోతే నీ బాబు జాగీరు అనుకున్నవ్- నడువ్‌బే ఛేసన్కి" అన్నాడు జాఫరలీ కళ్ళు మరింత ఎర్రగాజేస్తూ.

'మీ ఊరిని పరిశుభ్రంగా వుంచండి' అని ఊళ్ళో వేలాడదీసే బోర్డులన్నీ ఉత్తుతివే అని అతడికి చెప్పాలనుకున్నాడు నాంచారయ్య బామ్మర్ది. పైగా మునిసిపాలిటీవాళ్ళు ఈ ఊళ్ళో ఎక్కడా మూత్రశాలలు కట్టించలేదనీ, కట్టించినా అవి ఎప్పుడూ శుభ్రం చెయ్యకుండా కంపుకొడ్తూ వుంటాయనీ నచ్చచెప్పాలనుకున్నాడు. కాని అదేం చిత్రమోగాని ఆ కాకీ యూనిఫాం చూసినంక నాలిక మరింక మాట్లాడనని మొరాయించుకొని కూర్చున్నది. గుండెప్పుడో కిందకు జారిపోయింద.

చివరకు తన బావగారి పేరు చెప్పయినా తన పరిచయ భాగ్యం జాఫరలీకి కలిగించాలనుకున్నాడు నాంచారయ్య బామ్మర్ది. "సాబ్ ! మా బావ...."

"అరే చుప్ సాలే ! నడువ్!"

"నేని ఊరికి కొ త్త—"

"కొత్త అయితే ఎవడికిరా గాడిద కొడకా !—"

బి తరపోయాడు నాంచారయ్య బామ్మర్ది.

"రేపు కోర్టుల పాతిక రూపాయలు జుర్మానా యేయించకుంటె నా పేరు జాఫరలీ కాదు. సాలే, నీ అబ్బగాడి సొమ్మనుకున్నవ్. ఇది సితాత ఇలాకా అనుకున్నవ్ ? నడువ్ బే సాలే ఠేసన్కి—" ఈసారి లాఠీ ఎత్తాడు జాఫరలీ.

కనుచూపు మేరలో యెక్కడాలేని బావగార్ని తల్చుకోవడంవల్ల లాభంలేదని తెలిపోయింది నాంచారయ్య బామ్మర్దికి. అటూయిటూ జూసి జేబులోని రెండు అయిదు రూపాయల నోట్లు తీసి జాఫరలీ చేతిలో పెట్టాడు.

నోటను చూడగానే జాఫరలీచేయిఅతడి కాలరుని వదిలిపెట్టింది.

మళ్ళీ వెనక్కి తిరిగి చూడకుండా. ఆ సందు ముందు కెటుపోతుందో కూడా ఆలోచించకుండా. వెనుక పోలీసు కుక్క పడినట్లుగా. తుపాకీ గుండులాగా ముందుకి పరుగుతీశాడు నాంచారయ్య బామ్మర్ది.

జాఫరలీ హాయిగా నవ్వుకొని వెనుదిరిగి నడిచాడు.

పోలీసు సేషనుదాకా దొర్లుకుంటూవెళ్ళి అక్కడ యెదురు చూస్తున్న నాంచారయ్య చేతిలో ఓ అయిదు రూపాయల కాగితం పెటి "వాడేమవుతడ్రా నీకు. ఉత్తి పిరికోడిలాగున్నడు" అన్నాడు జాఫరలీ.

"గురువా ! మనం పెజలకి కాపలాదారులం. ఆళ్ళే మనకు తిండిపెట్టేదేవుళ్ళు. ఆళ్ళల్లో మనా. పరా భేదంలేదు." అన్నాడు నాంచారయ్య భద్రంగా అయిదు రూపాయల నోటు జేబులో పెట్టుకుంటూ.

"ఇంతదానిక్కే బెదిరిపోయే బిద్దమాక్ వున్నదే మీవోడు" అని ఆశ్చర్యం ప్రకటించాడు జాఫరలీ.

"నువ్వు మాత్రం తక్కువోడివా ? వాడెదురు తిరిగితే 'మా నాంచారయ్య బామ్మర్దివని తెలిసి మజాక్ చేసిన' అనేవాడివి కాదా? ఉంటమరి" అని హుషారుగా మార్కెటువేపు దారితీశాడు నాంచారయ్య.

* * *

ఆ రోజు రాత్రి—

చేపలకూర తింటున్న నాంచారయ్య బామ్మర్ది తిండి తినడం మధ్యలో ఆపి నాంచారయ్యవేపు చూసి "బావా!" అని పిల్చాడు.

నాంచారయ్య ప్రశ్నార్థకంగా చూశాడు.


"నేను రేపు ఊరికెళ్తన్న. అరిజెంటు పని యాదికొచ్చింది."

"ఏంట్రా—" నాంచారయ్య భార్య కంగారుగా తమ్ముడ్ని ఏదో అడగబోయింది. ఇంక చెప్పాల్సిందేమీ లేదన్నట్లు తీరిగ్గా ఓ చేపముక్క ఒల్చుకు తింటున్నాడు బామ్మర్ది.

సంతోషంతో ఉరుకులు పెడుతున్న సెలయేటి నురగలాగా వుంది బయట వెన్నెల.

హుందాగా బామ్మర్ది వైపు తిరిగి "అదేంట్రా. రెండ్రోజులైనా వుండు" అన్నాడు నాంచారయ్య.

కాని అదేమీ వినిపించుకోకుండా తిండి మీదే దృష్టి కేంద్రీకరించాడునాంచారయ్య బామ్మర్ది. ★





ఆంధ్రుల ఆరాధ్య రచయిత్రి

**యద్దనపూడి సులోచనారాణి**

నూతన సంవత్సర కానుక

స్వప్నా. నేను నిన్ను పెళ్ళిచేసుకున్నది ఎందుకో తెలుసా? నువ్వు మళ్ళీ ఈ సంఘంలోకి రావటానికి నేనొక మార్గం అవ్వాలనిఅనుకున్నాను. నీవు స్థయిర్యంగా మనోబలంతో నిలబడితే. నీ గతం మరిపించేయగలనని. మా అందరిలా నీవు బ్రతకాలని. కానీ నీవేం చేస్తున్నావు. ఈ మనుషులను చూడగానే దెబ్బతిన్న పిల్లికూనలా ముడుచుకు పోతున్నావు. నీకీ పిరికితనం తగదు. నీ ధైర్యం, బలం, నేను అవ్వాలన్న నా ఆశను వమ్ము చేస్తున్నావనే నా బాధ.

మీరు నన్నేమైనా అనండి, 'పిరికిదాన్ని' అని మాత్రం అనకండి. మీరు పెళ్ళిచేసుకున్నది నన్ను. నా గౌరవాభిమానాలు మీకు చూపాలి. ఈ సంఘం దయాధర్మాలకోసం నేనెందుకు యాతనపడాలి. ఎందుకు వారిని యాచించాలి. నన్నర్థం చేసుకోలేని సంఘంతో నాకు పనేమిటి? మీకు నామీద ప్రేమవుంటే ఈ మనుషుల దయాధర్మాలు యాచించకుండా బ్రతికే మనోధైర్యం, స్థయిర్యం నాకివ్వండి.

సుధీర్ హృదయ సామ్రాజ్యంలో ప్రేమ సింహాసనాన్ని అధిష్ఠించిన మహారాణి స్వప్న ఎవరు?

తెలుగు పాఠకుల హృదయాలను తన వ్యక్తీకరణ ద్వారా రసప్లావితం చేసిన శ్రీమతి సులోచనారాణి వినూత్న నవల "ప్రేమ సింహాసనం" చదవండి!

**ప్రేమసింహాసనం**




వెల : 15-00

14/రూ M. O. పంపిన పోస్టు ఖర్చులు భరించి ఆ రూపాయికి V. P. లో పంపగలం.

**నవసాహితి బుక్ హౌస్**

బీసెంటు రోడ్, విజయవాడ - 520 002